జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ
సూర్యాపేట - యాదాద్రి భువనగిరి
శుక్రవారం 18 ఏప్రిల్ 2025 www.prajajyothinews.com పేజీలు :10



# ప్రజాజ్యోతి కధనానికి స్పందించిన సిఎం రేవంత్

నందికొండలో హృదయ విదారక ఘటన
-వీధికుక్కల దాడితో రెండేళ్లుగా కోమాలోనే చిన్నారి...
-సహాయం కోసం ఎదురుచూస్తున్న చిన్నారి తల్లి
-నల్గొండ జిల్లా నందికొండ మున్సిపాలిటీ పరిధిలో నివాసం ఉంటున్న సిద్వంతి





## భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా
# భూభారతి చట్టం

### రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసేందుకే భూభారతి చట్టం.
### పేద ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్

మల్లేపల్లి,ఏప్రిల్ 17, ( ప్రజా జ్యోతి): మండల కేంద్రంలోని భూభారతి చట్టం( భూమి హక్కుల రికార్డు చట్టం-2025 ) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి గురువారం నుండి ప్రారంభమైన అవగాహన కార్యక్రమంలో భాగంగా దేవరకొండ డివిజన్ కొండమల్లేపల్లి తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన

వివరాలు6లో..



# రైతులను ఇబ్బంది పెట్టొద్దు...!



- మద్దతు ధర చెల్లింపు, ధాన్యం తరలింపు పకడ్బందీగా చేపట్టాలి
- మార్కెట్లో నూతన గోదాంల ఏర్పాటు పై చర్చ
- అవంతిపురం మార్కెట్ యార్డ్ పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్,సబ్ కలెక్టర్

వివరాలు6లో..

## మార్పు కనబడటం లేదు..
# ఇక వెంట పడుడే...!

- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్
- మున్సిపల్ పనులపై రెండ్రోజులకోసారి రివ్యూ
- పనులలో నిర్లక్ష్యం చేసే వారిపై వేటు తప్పదు
- సబ్ కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక మున్సిపల్ సమావేశం

వివరాలు7లో..





## ఎస్సీ బాలికల వసతి గృహంలో రికార్డుల పరిశీలించిన ఆర్డీవో

తుంగతుర్తి,ఏప్రిల్ 17,(ప్రజా జ్యోతి) : తుంగతుర్తి ఎస్సీ బాలికల వసతి గృహం పై ఏసీబీ అధికారులు తనిఖీ చేసిన విషయం తెలిసిందే. అట్టి సంఘటనపై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశాల మేరకు గురువారం

వివరాలు2లో..

## భూ భారతి
# చారిత్రాత్మక చట్టం



- దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్..

దేవరకొండ, ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి ) భూ భారతి చట్టం( భూమి హక్కుల రక్షణ చట్టం- 2025 ) పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఆయన దేవరకొండ రైతు వేదికలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు

వివరాలు7లో..

## జిల్లా కోర్టు ఏజీపీగా రేణుకాదేవి



**హుజూర్ నగర్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** హుజూర్ నగర్ రెండవ అదనపు జిల్లా న్యాయస్థానానికి అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ గా స్థానిక న్యాయవాది శ్రీనివాసుల రేణుకా దేవిని నియమిస్తూ జిల్లా కలెక్టర్ తేజస్ నందులాల్ పవర్ ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం ఆమె సీనియర్ సివిల్ జడ్జి కోర్టు ఏజీపి గా కొనసాగుతున్నారు. ఇక నుండి రెండవ అదనపు జిల్లా న్యాయస్థానానికి కూడా ఆమె ఏజీపీగా వ్యవహరించి తదుపరి ఉత్తర్వులు జారీ చేసేంతవరకు తన విధులను నిర్వర్తించాలని కలెక్టర్ ఆ ఉత్తర్వులు పేర్కొన్నారు. కాగా ఆమె నియావ ఒకం పట్ల బార్ అసోసియేషన్ అధ్యక్షులు సాముల రాంరెడ్డి, న్యాయవాదులు నారపరాజు శ్రీనివాసరావు, కాల్వ శ్రీనివాసరావు, జక్కుల నాగేశ్వరరావు, నట్టే సత్యనారాయణ, అంబటి శ్రీనివాస్ రెడ్డి, కుక్కడపు బాలకృష్ణ, బుడిగ నరేష్, పసుపులేటి వీరు, మునగపాటి గోపీనాథ్, గొట్టే ప్రశాంత్, ప్రదీప్తి, శ్రీలక్ష్మి, రమాదేవి, దీపిక, సంధ్య తదితరులు హర్షం వ్యక్తం చేశారు.

## రన్ ఫర్ జీసస్ ఆధ్యాత్మిక శాంతి ర్యాలీ 19 ఏప్రిల్ న



**కోదాడ టౌన్, ఏప్రిల్ 17 ( ప్రజా జ్యోతి):** రంగా థియేటర్ చౌరస్తా నుండి ఖమ్మం క్రాస్ రోడ్ వరకు కోదాడ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పట్టణ, నియోజకవర్గ క్రైస్తవులు రన్ ఫర్ జీసస్ శాంతియుతరాలిని నిర్వహిస్తుండగా ప్రతి ఒక్కరు రంగా థియేటర్ చౌరస్తా నుండి ఖమ్మం క్రాస్ రోడ్ వరకు జరిగే ఈ ఆధ్యాత్మిక శాంతి ర్యాలీ లో ప్రతి ఒక్క విశ్వాసి దైవజనులు తప్పక పాల్గొని దైవ దీవెనలు పొందవలసిందిగా పిలుపునిస్తున్నామని కోదాడ నియోజకవర్గ యునైటెడ్ పాస్టర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పాస్టర్ యేసయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో కోటయ్య జాన్ మోజస్ రాంబాబు రన్ ఫార్ జీసస్ గోడపత్రికను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కోదాడ కోర్ కమిటీ చైర్మన్ సిహెచ్ లూకా కుమార్ వైస్ చైర్మన్ జి ఆర్ అబ్రహం కోఆర్డినేటర్ ఎం సుందర్ రావు నియోజకవర్గ సెక్రెటరీ రాజేష్ పట్టణ అధ్యక్షులు ప్రభుదాస్ మండల అధ్యక్షులు శాంత వర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు పలు వార్డులలో విద్యుత్ సరఫరా నిలిపివేత

**కోదాడ టౌన్, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** కోదాడ అవుట్ డోర్ సబ్ స్టేషన్ పరిధిలోని కోదాడ టౌన్ 11 కె.వి టౌన్ 4 ఫీడర్,11 కెవి తమ్మరఇండస్ట్రియల్ ఫీడర్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించుటకు, మరమ్మత్తుల పనుల కారణంగా నేడు శుక్రవారం ఉదయం 8 గంటల నుండి 12 గంటల వరకు శ్రీరంగాపురం ఖమ్మం క్రాస్ రోడ్డు, గణేష్ నగర్, శివ సాయి నగర్, తమ్మర ఏరియాల్లో అంతరాయం ఉంటుందని ఎఇ నరసింహ నాయక్ పేర్కొన్నారు. వినియోగదారులు ఇట్టి అంతరాయానికి సహకరించాలని కోరారు.

## ఎస్సీ బాలికల వసతి గృహంలో రికార్డుల పరిశీలించిన ఆర్డీవో వేణుమాధవ్



**తుంగతుర్తి,ఏప్రిల్ 17,(ప్రజా జ్యోతి) :** తుంగతుర్తి ఎస్సీ బాలికల వసతి గృహం పై ఏసీబీ అధికారులు తనిఖీ చేసిన విషయం తెలిసిందే. అట్టి సంఘటనపై జిల్లా కలెక్టర్ తేజస్ నందలాల్ పవర్ ఆదేశాల మేరకు గురువారం ఆర్డీవో వేణుమాధవ్ శుక్రవారం బాలికల వసతి గృహాన్ని సందర్శించి తహసిల్దార్ దయానంద్ తో కలిసి రికార్డులను పరిశీలించారు. అనంతరం ఆర్డీవో మాట్లాడుతూ...రికార్డులో రాసిన విద్యార్థుల కన్నా ఎక్కువ మంది ఉన్నట్లు తేలిందని తెలిపారు. వసతి గృహంలోని గదులు అపరిశుభ్రంగా ఉన్నాయని తెలిపారు. జరిగిన సంఘటన పై రికార్డులను పంచనామా చేసి జిల్లా కలెక్టర్ కు తన నివేదికను పంపనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్సీ కార్పొరేషన్ డి ఈ లత , రెవెన్యూ అధికారులు అంజయ్య శ్రీనివాస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# నాణ్యమైన వడ్లు మార్కెట్కు తీసుకురావాలి

### - మార్కెట్ కమిటీ డైరెక్టర్ దిండిగల సత్తయ్య



**రామన్నపేట ఏప్రిల్ 17( ప్రజా జ్యోతి)** రైతులు మార్కెట్కు నాణ్యతతో కూడిన వడ్లు తీసుకురావాలని వలిగొండ రామన్నపేట మార్కెట్ కమిటీ డైరెక్టర్ దిండిగల సత్తయ్య పేర్కొన్నారు. గురు వారం నాడు మండలంలోని బాచుప్పల గ్రామంలో పిఎసిఎస్ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే వేముల వీరేశం, సింగిల్ విండో చైర్మన్ నంద్యాల బిక్షం రెడ్డి ఆదేశానుసారం వడ్ల కొనుగోలు కేంద్రాన్నీ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా ప్రభుత్వం అన్ని రకాల ముందస్తు చర్యలు చేపట్టిందని వివరించారు. రైతులు పండించిన ప్రతి గింజ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నకిరేకంటి రాములు, జినుకల నారాయణ, బాచుప్పల మాధవి, దోమల నరసింహ, ముక్కామల స్వామి, ఆవుల మల్లయ్య, బాచుప్పల లక్ష్మమ్మ, బొబ్బల నాగేష్, జంగిలి యాదయ్య, సందెన బోయిన మైసయ్య తదితరులు ఉన్నాం

## సూర్యాపేటలో న్యాయవాదిపై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలి

### - మామిడి వెంకట్ రెడ్డి ఐ లు జిల్లా అధ్యక్షులు డిమాండ్



**రామన్నపేట ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)** నిన్న సూర్యపేట లో అడ్వకేట్ ఎం కిషోర్ పై దాడి చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి కఠినంగా శిక్షించాలని మామిడి వెంకట్ రెడ్డి ఆల్ ఇండియా లాయర్స్ యూనియన్ (ఐలు) యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షుడు సీనియర్ న్యాయవాది కేమ రామదాసులు డిమాండ్ చేశారు రామన్నపే టలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ న్యాయవాదులపై రోజురోజుకు దాడులు పెరిగిపోతున్నాయని దాడులను అరికట్టే విధంగా ప్రభుత్వం వెంటనే న్యాయవాద రక్షణ చట్టాన్ని తీసుకొని రావాలని ఆయన ప్రభుత్వాన్ని కోరారు ఈ దాడికి నిరసనగా సూర్యాపేట బార్ అసోసియేషన్, విధుల బహిష్కరణ మరియు వారు చేస్తున్న ఆందోళనకు సంపూర్ణ మద్దతును తెలియజేస్తున్నామని వారు అన్నారు న్యాయవాదులందరూ ఐక్యతగా ఉండి న్యాయవాద రక్షణ చట్టాన్ని సాధించుకోవాలని వారు అన్నారు ఈ సమావేశంలో ఐలు జిల్లా ఉపాధ్యక్షులు పాల్వంచ జగతయ్య, యాదాసు యాదయ్య, గడ్డం నరసింహ, తదితరులు పాల్గొన్నారు

## బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలి



**కోదాడ టౌన్ ,ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** ఈ నెల 27న వరంగల్‌లో నిర్వహించే బీఆర్ఎస్ రజతోత్సవ సభను జయప్రదం చేయాలని కోదాడ మాజీ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గురువారం కోదాడ మండల పరిధి గుడిబండ గ్రామంలో మాజీ ఎంపీపీ చింత కవిత రెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించిన మండల ముఖ్య నాయకుల సమావేశంలో ఆయన మాట్లాడారు. 16 నెలల కాంగ్రెస్ పాలనలో రాష్ట్రం అధోగతి పాలైందని విమర్శించారు. ప్రతి గ్రామంలో నాయకులు కార్యకర్తలు సమన్వయంతో సమయానికి సభాస్థలికి చేరుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమం లో మండల ప్రధాన కార్యదర్శి శెట్టి సురేష్ నాయుడు, మాజీ సొసైటీ చైర్మన్ ముత్తవరపు రమేష్, మండల పార్టీ నాయకులు శ్రీకాంత్, బ్రహ్మం గౌడ్, శ్రీనివాస్ యాదవ్, అప్పారావు, వెంకట్ రెడ్డి, గ్రామ శాఖ అధ్యక్ష కార్యదర్శులు, మండలా అనుబంధ సంఘాల నాయకులు, మాజీ ప్రజా ప్రతినిధులు, గ్రామ స్థాయి నాయకులు ముఖ్య కార్యకర్తలు పాల్గొన్నారు.

## దాడికి నిరసనగా విధులు బహిష్కరించిన న్యాయవాదులు



**ర్యాలగూడ, ఏప్రిల్ 17,( ప్రజాజ్యోతి ):** సూర్యపేట కోర్టులో అడ్వకేట్ కిషోర్ పై జరిగిన దాడిని నిరసిస్తూ గురువారం మిర్యాలగూడ కోర్టు సముదాయాల ఎదుట బార్ అసోసియేషన్ అధ్యక్షకార్యదర్శులు నేతి సత్యనారాయణ, అలుగుబల్లి భూపతి రెడ్డి ల ఆధ్వర్యంలో న్యాయవాదులు విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో న్యాయవాదులపై దాడులు ఎక్కువయ్యాయని అన్నారు. ప్రభుత్వం న్యాయవాదుల పరిరక్షణ చట్టాన్ని పకడ్బందీగా అమలు చేయాలని కోరారు. మరోసారి న్యాయవాదులపై దాడులు జరగకుండా చర్యలు చేపట్టాలని అన్నారు. కిషోర్ పై దాడికి పాల్పడిన నిందితులపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు సుండి శ్రీనివాస్, సాయికుమార్, లింగంపల్లి శ్రీనివాస్, వాకిటి శ్రీనివాస్, దూపాటి మట్టయ్య, భాస్కర్ నాయుడు, పూసపాటి పరమేష్, స్వరాజ్యం, వెంకటరమణ, పద్మయ్య, తక్కెలపల్లి శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ధర్మారపు మల్లీశ్వరి కుటుంబానికి తీవ్ర అన్యాయం

## -సీనియర్ న్యాయవాది దర్శనం నరసింహ



**నిడమానూరు, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి):**ధర్మారపు మల్లీశ్వరి కుటుంబానికి తీవ్ర అన్యాయం జరిగిందని సీనియర్ న్యాయవాది,ప్రత్యేక పబ్లిక్ ప్రాసిక్యూటర్ (ప్రణయ్ హత్య) కేసు లో సంచలనం సృష్టించి నా న్యాయవాది దర్శనం నరసింహ అన్నారు.నిడమానూరు మండలంలోని బొక్కమంతుల పహడ్ గ్రామానికి చెందిన దళిత బిడ్డ విద్యావేత్త ధర్మారపు మల్లీశ్వరి గత నాలుగు రోజులు క్రితం మృతి చెందింది.ఈవిషయంపై గురువారం మల్లీశ్వరి స్వగ్రామానికి వెళ్లి ఆమె చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.అనంతరం మల్లేశ్వరి కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు.అదేవిధంగా కుట్రపూరితంగా అగ్రకులాలకు బలియైపోయిన మల్లీశ్వరి తల్లిదండ్రులకు, కుటుంబానికి దూరమైన ఆ మల్లీశ్వరి ఆత్మ శాంతి కొరకు అదేవిధంగా ఆ కుటుంబానికి తీవ్ర అన్యాయం జరిగిందందున ఈ యొక్క అన్యాయాన్ని తీవ్రంగా ఖండించడానికి వారికి సంపూర్ణంగా న్యాయం జరిగేటందుకు సీనియర్ న్యాయవాది పబ్లిక్ ప్రాసిక్యూటర్, దర్శనం నరసింహ ఆయన స్వయంగా ఆ మల్లీశ్వరి ఇంటికి విచ్చేసి కుటుంబానికి తీవ్ర అన్యాయం జరిగింది వారికి జరిగిన అన్యాయాన్ని వివరించి ఏవిధంగా సంపూర్తిగా వారికి న్యాయం జరగడానికి ఖచ్చితంగా ఈ ప్రజా సంఘాలు , నేను కూడా మీకు తోడుపాటుగా ఉంటూ మీకు బలం చేకూర్చడం కొరకు హామీ ఇవ్వడం జరిగింది.ఆయన వెంట ధర్మ సమాజ్ పార్టీ, బీసీ ఎస్సీ ఎస్టీల జేఏసీ అధ్యక్షులు తలారి రాంబాబు , నిడమనూరు మండల అధ్యక్షుడు జిల్లా రమేష్ , అనుముల మండల అధ్యక్షుడు మామిడి రవి, త్రిపురారం మండల కన్వీనర్ జొన్నలగడ్డ నరేష్ , గుర్రంపోడు మండల నాయకులు మరుపాకమహేష్ నిడమనూరు మండల ఉపాధ్యక్షులు దుబాస్ కొండల్ , మండల కోశాధికారి పగిడిమర్రీ, శంకర్ బాబు ,అనుముల మండల ప్రధాన కార్యదర్శి లింగాల, గోవర్దన్ ,మండల కార్యదర్శి సీత, వంశీ , త్రిపురారం మండల కన్వీనర్ బొల్లెంపల్లి నాగరాజు మండల నాయకులు శ్రీకాంత్ , మండల,గ్రామ నాయకులు ,గ్రామ ప్రజలు ,తదితరులు, పాల్గొన్నారు.

# బిందు, సూక్ష్మ సేద్యం లో మెలుకువలపై అవగాహన

## - డ్రిప్ సిస్టం పై 90శాతం, మల్చింగ్ పై 50శాతం రాయితీ

## -హార్టికల్చర్ అధికారిణి షేక్ నసీమా



**మిర్యాలగూడ, ఏప్రిల్ 17,( ప్రజాజ్యోతి ):** బిందు సూక్ష్మ సేద్యం పై రైతులు అవగాహన పెంచుకొని అధిక లాభాలు పొందాలని హార్టికల్చర్ అధికారిణి షేక్ నసీమా అన్నారు. గురువారం మిర్యాలగూడ మండలంలోని కిష్టా పురంలో పందిరి సాగు చేస్తున్న కల్లుట్ల వెంకట్ రెడ్డి వ్యవసాయ క్షేత్రంలో రైతులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ బిందు సేద్యం ద్వారా తక్కువ ఖర్చుతో, తక్కువ నీటి వినియోగంతో సాగు విధానం జరుగుతుంద న్నారు. పందిరి కూరగాయల సాగు చేయటంతో పాటు అంతర్ పంటలుగా ఆకు కూరల సాగు చేయడం వలన అధిక లాభాలు పొందే అవకాశంఉంటుందన్నారు. బిందు సేద్యం చేయాలను కునే రైతులకు 90 శాతం రాయితీతో , మల్చింగ్ సాగు చేసే వారికి 50శాతం రాయితీతో ఉద్యానవన శాఖ ద్వారా సామాగ్రిఅందజేయబడుతుందని తెలిపారు. ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకొని అధిక దిగుబడులు పొందాలని కోరారు.

# సన్న బియ్యం లబ్ధిదారులు దళిత కుటుంబంలో సహపంక్తి భోజనం చేసిన మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు



**మఠంపల్లి ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి** కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకంలో భాగంగా సన్న బియ్యం లబ్ధిదారులు దళిత కుటుంబంలో సహపంక్తి భోజనం మఠంపల్లి కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ ఆధ్వర్యంలో భోజనం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడ ుతూ గత ప్రభుత్వం దొడ్డు బియ్యం ఇస్తే అమ్ముకునే వాళ్ళం ఇంట్లో ఒక రూపాయి లేదు రేవంతన్న ఇచ్చిన సన్న బియ్యం తో మా కడుపు నింపుకుంటున్నాం అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ ప్రభుతా ్వనికి కొమ్ము ఎల్లమ్మ,బక్కయ్య హృదయపూర్వక ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రవ ుంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు బచ్చలకూరి బాబు,కాంగ్రెస్ పార్టీ మండల నాయకుడు ఆదూరి కిషోర్ రెడ్డి,పిఎసిఎస్సి చైర్మన్ జవ్వాజి రామచంద్రయ్య,పిఎసిఎస్సి వైస్ ఛైర్మెన్ బానోతు బాబు నాయక్, కాంగ్రెస్ పార్టీ నాయకులు చిలక గురువయ్య,మల్లికంటి బుచ్చయ్య, సింగారపు సైదులు, మాలోతు సక్రు నాయక్, మాజీ సర్పంచ్ భోగాల పిచ్చిరెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు గంగసాని ఎల్లారెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకుడు మఠంపల్లి గ్రామం అధ్యక్షుడు కొత్తపల్లి శౌరీ, మాజీ ఎంపీటీసీ కటికల నరసయ్య, పిఎసిఎస్ మాజీ చైర్మన్ దైద రాయులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు ఏసుమల్ల రాము లు,నందిపాటి చంద్రయ్య,పొట్ట బాబు,నందిపాటి రవి,మంగళపల్లి జోజి,కస్తాల సైదులు,శేఖర్,వీరబాబు,నాగేశ్వరావు, సభావత్ సక్రియ నాయక్,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించిమద్దతు ధర పొందాలి.



**నాగారం ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి** రైతులు నాణ్యత ప్రమాణాలు పాటించి ప్రభుత్వం మద్దతు ధర పొందాలి అని వర్ధమానుకోట వ్యవసాయ విస్తరణాధికారి సంధ్య అని అన్నారు.గురువారం మండల పరిధిలోని పేరబోయిన గూడెం గ్రామాలలో మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రానీ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ధాన్యం తేమశాతం తక్కువ ఉండే విధంగా చూసుకోవాలి అని అన్నారు. ప్రభుత్వ నిబంధనలు పాటించాలని రైతులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిసి గిరి తిగుళ్ళ ప్రశాంత్ పేరబోయిననాగరాజు గండమల్లలక్ష్మయ్య కడారి సత్తయ్య కంచుగట్ల లింగయ్య దొడ్డి ప్రేమయా అవిలయ్య రామ్మూర్తి కిరణ్ సతీష్ వెంకన్న నాగమణి జానకి రైతులు తదితరులు పాల్గొన్నారు.

# తుమ్మలగూడెం గ్రామ వాసికి మహా శాస్త్ర సంఘం వారి ఆధ్వర్యంలో శ్రీ పరశురామ పురస్కార్ అవార్డు




**రామన్నపేట ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి)** యాదాద్రి భువనగిరి జిల్లా రామన్నపేట మండలం ఇంద్రపాలనగరం గ్రామానికి చెందిన రుద్రాల గోపాల్ గురుస్వామికి శబరి సన్నిధానంలోని శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి పుట్టినరోజు సందర్భంగా శ్రీ పరశురామ పురస్కార్ అవార్డుని డివోషనల్ మహా శాస్త్ర సంఘం కలసి శ్రీ పంబ గణపతి సన్నిధానం వద్ద శ్రీ శివ నరసింహ తాంత్రి మరియు శబరిమల మాజీ అధ్యక్షులు వినోద్ కన్నా మాజీ మెల్ శాంతి శంకర నమూద్రి ద్వారా ఈ అవార్డు రుద్రాల గోపాల్ గురుస్వామి అందుకున్నారు ఆయన మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లా గురు స్వాములకు నాకు సహకరించిన అయ్యప్ప సేవా సమితికి రామన్నపేట మండల అయ్యప్ప భక్త బృందానికి నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.

# గాలికుంటు నివారణకు టీకాలు

## - మండల పశువైద్యాధికారి బి.రవి కుమార్



**గరిడేపల్లి,ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):** గాలికుంటు వ్యాధి నివారణకు పశువులకు ఉచిత టీకాలు వేయటం మండలంలో ప్రారంభించినట్లు పశువైద్యాధికారి బి.రవి కుమార్ తెలిపారు.గురువారం సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలోని తుంబాయి గడ్డ లో ప్రారంభించారు.టీకా కార్యక్రమం ఈ నెల 16 నుంచి వచ్చే నెల 14 వరకు కొనసాగుతుందన్నారు.కావున పాడి రైతులు పశుపోషకులు సద్వినియోగం చేసుకోగలరని అన్నారు.ఈ వ్యాధి క్రిములు గాలిలో ప్రయాణించి ఇతర పశువులకు సోకే అవకాశం ఉందని,వ్యాధి సోకితే ప్రధానంగా పాడి పశు వులలో పాల దిగుమతి తగ్గుతుందన్నారు.10 ఆవులు,190 గేదెలకు టీకాలు వేసినట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో సిబ్బంది రజిత, విఏ ఉపేందర్,విఎల్ వో అజాహార్,గోపాల మిత్రులు వీరారెడ్డి,వెంకటేశ్వర్లు,గోపి, గ్రామ రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత గాలికుంటు టీకాల పంపిణీ కార్యక్రమం



**నాగారం ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి.** నాగారం మండలం వర్ధమానుకోట గ్రామంలో గాలికుంటు టీకాల పంపిణీ కార్యక్రమం గురువారం నిర్వహించినారు. నాలుగు నెలలు పైబడిన దూడలకు, చూడి పశువులకు, పాలిచ్చే పశువులకు, తెల్ల పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా 40 గేదెలకు, 20 తెల్ల పశువులకు నివారణ టీకాలు వేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో రైతులు కాసిం, వెంకటేశ్వర్లు, నక్క కృష్ణ, సుల్తాన్ నరసయ్య రూబెను. వెటర్నరీ డాక్టర్ బత్తుల రవి. ఫణిగిరి వెటర్నరీ డాక్టర్ మౌనిక, ప్రియదర్శిని, పసునూరు జూనియర్ వెటర్నరీ ఆఫీసర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా పశు వైద్యాధికారి రవి మాట్లాడుతూ ఈ కార్యక్రమం17/04/2025 నుండి14/05/2025 వరకు నాగారం మండలంలోని అన్ని గ్రామ పంచాయతీలో పాడి పశువులకు, తెల్ల పశువులకు మరియు దూడలకు ఉచితంగా గాలికుంటు వ్యాధి నివారణ టీకాలు వేయడం జరుగుతుందని తెలిపారు. రైతులు తమ పశువులకు గాలికుంటు వ్యాధి రాకుండా టీకాలు వేయించుకోవాలని తెలిపారు

## ఉపాధి హామీ పనులు కొనసాగించాలి

- కలెక్టర్ కి వినతి పత్రం
- సిపిఎం మండల కార్యదర్శి యాకుబ్



**గరిడేపల్లి,ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):** ఉపాధి హామీ పనులు కొనసాగించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ కి సిపిఎం మండల కార్యదర్శి యాకుబ్ వినతి పత్రం అందజేశారు.గురువారం సూర్యాపే ట జిల్లా గరిడేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన భూభారతి అవగాహన సదస్సుకి కలెక్టర్ హాజరయ్యారు.ఈ సందర్భంగా యాకుబ్ మాట్లాడుతూ ఉపాధి హామీ పథకం కింద ఈ సంవత్సరం పంట కాలువలు పనులు లేకపోవటం వాళ్ళ కూలీలు పట్టణానికి వలస వెళ్లిపోవాల్సి వస్తుందన్నారు.ఉపాధి హామీ కింద రైతుల భూములు సదును చేసుకునే అవకాశం కల్పించాలన్నారు.వరి కోత,గడ్డి మిషన్లు యంత్రాలు రావడంతో కూలీలకు పని లేకుండా పోయిందన్నారు.ఉన్నత అధికారుల దృష్టికి తీసుకెళ్తానని కలెక్టర్ చెప్పారు.ఈ కార్యక్రమంలో రాయరాల శ్రీనివాస్,దోసపాడు బిక్షం తదితరులు పాల్గొన్నారు.

## నడిగూడెంలో ముందస్తు బడి బాట




**నడిగూడెం, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి:** నడిగూడెం గ్రామంలో గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు శ్రీనివాసరావు ఆధ్వర్యంలో పాఠశాల ఉపాధ్యాయులు నడిగూడెంలో గురువారం ముందస్తు బడిబాట నిర్వహించారు.ఈ సందర్భంగా గ్రామంలోని ప్రాథమిక పాఠశాలలో 5వ తరగతి చదువుతున్న విద్యార్థులను కలిసి మాట్లాడుతూ.. 6వ తరగతిలో విద్యార్థులు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చేరాలని, పాఠశాలలో నాణ్యమైన విద్య అందిస్తామని మధ్యాహ్న భోజనం, పాఠ్య పుస్తకాలు, నోట్ బుక్స్, యూనిఫామ్ ఉచితంగా ప్రభుత్వం అందిస్తుందని, అన్ని వసతులతో ప్రభుత్వ బరులు సిద్ధంగా ఉన్నాయని, విద్యార్థులను ప్రభుత్వ బడులలో చేర్పించి ప్రభుత్వ బడులను బలోపేతం చేసేందుకు విద్యార్థుల తల్లిదండ్రులు సహకరించాలని కోరారు. మండల కేంద్రంతో పాటు మండలంలోని ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు బడిబాట కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు

## గురుకుల సీట్లు సాధించిన విద్యార్థులకు అభినందించిన మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు



**మల్లేపల్లి,ఏప్రిల్17,( ప్రజాజ్యోతి):** మండల కేంద్రంలోని చిన్న అడిచర్లపల్లి ప్రాథమిక పాఠశాలలో 4వ తరగతి విద్యార్థులు 12 మందికి గాను 11 మంది విద్యార్థులు గురుకుల సీట్లు సాధించిన సందర్భంగా మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు పాఠశాల ఉపాధ్యాయులను మరియు విద్యార్థులను అభినందించి విద్యార్థిని విద్యార్థులకు స్వీట్లు పంచారు. శ్రీరాములు మాట్లాడుతూ భవిష్యత్తులో కూడా ఇలానే చదివి తల్లితండ్రుల మరియు గురువుల పేరు నిలబెట్టాలని విదార్థులకు సూచించారు.ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు జి కోటయ్య గారు ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు రవికుమార్ తులసి తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా జే.ఎం.జే పాఠశాలలో గ్రాడ్యుయేషన్ డే



### చిన్నారులకు గ్రాడ్యుయేషన్ పట్టాలు అందజేస్తున్న మున్సిపల్ కమిషనర్

**ఆలేరు, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి):** ఆలేరు పట్టణంలోని జే.ఎం.జే ఉన్నత పాఠశాలలో గురువారం యూకేజీ విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే వేడుకను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పాఠశాల ప్రిన్సిపల్ సిస్టర్ జయా భార్గవి అధ్యక్షత వహించగా, ముఖ్య అతిథిగా ఆలేరు మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్, ప్రత్యేక అతిథిగా కరస్పాండెంట్ సిస్టర్ అనీస్ హాజరయ్యారు.విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ పట్టాలను ముఖ్య అతిథులు అందజేశారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ బి. శ్రీనివాస్ మాట్లాడుతూ, తల్లిదండ్రులు తమ పిల్లల పట్ల శ్రద్ధ వహిస్తూ, పాఠశాల ఎంపిక సమయంలో ఎంతగానో శ్రమిస్తారు. అయితే, పిల్లల భవిష్యత్తు కోసం తల్లిదండ్రులు మరియు పాఠశాల కలిసి నిరంతరం కృషి చేయాలి అన్నారు. పాఠశాలలో నేర్చుకున్న విషయాలను ఇంట్లో కూడా పునరావృతం చేయాలని, చిన్ననాటి నుంచే బేస్ బలంగా ఉండేలా చూడాలని సూచించారు.విద్యార్థులు 'జే.ఎం.జే' ఆకారంలో నిలబడి అందరినీ ఆకట్టుకున్నారు. అనంతరం చిన్నారుల ద్వారా వినోదాత్మకంగా, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయ బృందం, తల్లిదండ్రులు, విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# యువత చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలి : డి.ఎస్.పి



**నడిగూడెం, ఏప్రిల్ 17, ప్రజా జ్యోతి:** యువత చెడు మార్గాలను వదిలి చదువుపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోదాడ డీఎస్పీ శ్రీధర్ రెడ్డి అన్నారు. మండలంలోని సిరిపురం గ్రామంలో ఎస్ఐ జి. అజయ్ కుమార్ అధ్యక్షతన బుధవారం రాత్రి నిర్వహించిన పోలీస్ ప్రజా భరోసా కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ గ్రామంలోని ప్రజలకు యువతకు చట్టాలపై అవగాహన కల్పించి వారిని సరైన మార్గంలో నడిపించేందుకు ప్రతి బుధవారం ఒక గ్రామంలో పోలీస్ ప్రజా భరోసా పేరుతో జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.అసాంఘిక కార్యక్రమాలు నిర్వహించే వారిపై కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. యువత మద్యానికి దూరంగా ఉండాలని, సన్మార్గంలో నడవాలని కోరారు.సిరిపురం గ్రామం ప్రశాంత వాతావరణంలో ఉండి శాంతియుత గ్రామంగా జిల్లాలో పేరు తెచ్చుకోవాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో సిఐ రామకృష్ణారెడ్డి,పోలీస్ అధికారులు, సిబ్బంది, గ్రామ పెద్దలు బిక్షపతి, చలపతి, సతీష్, వెంకటేశ్వర్లు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# జాతీయ స్థాయి బహుమతులు పొందిన శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు

- అభినందించిన రూరల్ సిఐ పి. ఎన్. డి.ప్రసాద్



**మిర్యాలగూడ, ఏప్రిల్ 17,( ప్రజాజ్యోతి ):** మిర్యాలగూడ పట్టణంలోని కేశవ్ నగర్ చెందిన శ్రీ చైతన్య పాఠశాల విద్యార్థులు ఇటీవల జరిగిన నాసా స్పేస్ సెటిల్మెంట్ కాంటెస్ట్ -2025 లో జాతీయస్థాయిలో మొదటి బహుమతులు సాధించినట్లు పాఠశాల చైర్మన్ మల్లెంపాటి శ్రీధర్ తెలిపారు. పాఠశాలకు చెందిన కనిష్క,నిత్యశ్రీ, ఆర్యశ్రీ,దీక్షిత, సంహిత, మనీష్ రెడ్డి,దేవరాజ్, అక్షిత,సాయిచరణ్ లు జాతీయస్థాయిలో మొదటి బహుమతి పొంది,గోల్డ్ మెడల్ సాధించారన్నారు. అత్యంత ప్రతిభ చూపిన విద్యార్థులను గురువారం రూరల్ సీఐ పీఎన్డి ప్రసాద్, ఎస్సై కృష్ణయ్యలు ప్రత్యేకంగా అభినందించారు. ముందు ముందు మరింత ప్రతిభతో పథకాలు సాధించాలని పాఠశాలకు, మిర్యాలగూడకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ శ్రీవిద్య, డీజీఎం సుధాకర్, ఆర్ ఐ సుజిత, జోనల్ కోఆర్డినేటర్ నాగేంద్ర, పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్ శ్రీనివాస్ చారి, శ్రీను తదితరులు పాల్గొన్నారు.




# రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలి

రైతులకు సూచనలు చేస్తున్న ప్రతినిధులు

**చిలుకూరు ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** వరి సాగులో రైతులు యాజమాన్య పద్ధతులు పాటించాలని సింజంట తెలంగాణ డివిజన్ టెక్నికల్ డెవలప్మెంట్ మేనేజర్ డాక్టర్ అబ్దుల్ రషీద్ అన్నారు. గురువారం చిలుకూరులో సింజంట కంపెనీ వారి ఆధ్వర్యంలో వరిలో సుడిదోమ నివారణకు వెస్టోరియాప్రో అనే నూతన ఆవిష్కరణ వల్ల పంట దిగుబడులు పెరిగాయని అన్నారు. ఈ సందర్భంగా రైతులకు పంట క్షేత్ర ప్రదర్శన నిర్వహించి, వరిలో వచ్చే ప్రధాన సమస్యలు, పరిష్కార మార్గాలు వివరించారు. అదిక దిగుబడులు ఏలా సాదించాలో తెలిపారు. ఈ కార్య క్రమంలో హైదరాబాద్ డివిజన్ బిజినెస్ మేనేజర్లు నవీన్ రెడ్డి,కళ్యాణ్ ,టెరిటరీ మేనేజర్ సంతోష్ రెడ్డి, టీఎండీఈ రామకృష్ణ, ఎండిఓస్ గుండు రామకోటి, కే జగదీష్, ఏ మహేష్, ఎస్ వెంకటేష్,కే రమేష్, వెంకటేష్, ఫెర్టిలైజర్ షాప్ యజమానులు రైతులు పాల్గొన్నారు.



# రైతులు దళారుల చేతిలో మోసపోవద్దు మార్కెట్ కమిటీ చైర్మన్ రేఖ బాబురావు

**భువనగిరి,రూరల్ ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)** భువనగిరి మండలంలో పలు గ్రామాలలో నవాత్ పల్లి నందనం అనాజిపురం రెడ్డి నాయక్ తండ సురేపల్లి బొల్లెపల్లి,వడపర్తి,బస్వా పూర్ పెంచికలపాడు గ్రామాలలో భువనగిరి మార్కెట్ కమిటీ చైర్మన్ కనకుంట్ల రేఖ బాబురావుధాన్యం కొనుగోలు కేంద్రాలు అయినా ఐకెపి పి పి సి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ గారు మాట్లాడుతూ రైతులు తాము పండించిన పంటను ధాన్యాన్ని దళారుల చేతిలో అమ్మి మోసపోవద్దని తాము ప్రారంభించిన ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల వద్ద విక్రయించి మద్దతు ధర పొందాలని రైతులు ఎవరు కూడా ఆందోళన చెందవద్దని సరియైన సమయంలో ప్రభుత్వము ధాన్యాన్ని కొనుగోలు చేస్తుందని రైతులకు భరోసా ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ డైరెక్టర్లు చిన్నం శ్రీనివాస్ పిట్టల రజిత భువనగిరి బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు చిక్కుల వెంకటేశం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఎలిమినేట్ కృష్ణారెడ్డి జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నచ్చు నాగయ్య మాజీ మండల పార్టీ అధ్యక్షులు ఎల్లంల జంగయ్య యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు మంగ ప్రవీణ్ మట్ట శంకర్ బాబు మండల అధ్యక్షులు కలకుంట్ల కొండల్ ఏడు మేకల



మహేష్ చుక్క స్వామి బొల్లెపల్లి అశోక్ పాశం నవీన్ చంద్రమౌళి ములుగు లక్ష్మయ్య కొండాపురం గణేష్ చంద్రయ్య అశోక్ మచ్చ పాండు ఉమ్లా నాయక్ రఘు నాయక్ వెంకటేష్ జిట్టా కృష్ణారెడ్డి గడ్డం జంగయ్య నల్గొండ ప్రభాకర్ సిలువేరు నరసింహ కొండమోడు అశోక్ కాశి తదితరులు పాల్గొన్నారు

# సంపాదన కోసం కాదు.. వృత్తి ని సేవ గా భావించి పనిచేస్తున్నాం...!

**- అందుకే 27ఏళ్లుగా నెంబర్ 1స్థానం లో వున్నాం**

**- ఉమ్మడి రాష్ట్రంలోనే మొదటి బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు ఘనత తమదే**

**- పేదవారికి గుండె జబ్బులకు ఆరోగ్య శ్రీ లో చికిత్సలు అందుబాటులో కి తెచ్చాం**

**- జ్యోతి ఆసుపత్రి వైద్యులు ముువ్వ రామారావు, జీవన జ్యోతి**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 17,( ప్రజాజ్యోతి ):** పేదవారికి ఆధునిక మెరుగైన వైద్యం అందించేందుకు మిర్యాలగూడలో 27ఏళ్ల క్రితం ఆసుపత్రి ఏర్పాటు చేసినప్పుడు అనేక అడ్డంకులుఎదురయ్యాయి.... తమ పైన కొందరు దుష్ప్రచారం చేశారు... ఆస్పత్రికి వచ్చిన పేషెంట్లకు తప్పుడు సమాచారం అందించి పక్కదారి పట్టించే ప్రయత్నం చేశారు... ఆనాడేనిర్ణయించుకున్నాం మిర్యాలగూడలో తామెంటో నిరూపించాలనుకున్నాం . పేదవారికి మెరుగైన వైద్య సేవలు అందిస్తూ... 27 ఏళ్లుగా మిర్యాలగూడలో వైద్యరంగంలో నెంబర్ వన్ ఆసుపత్రిగా ఉంటున్నాం... ఇప్పుడు పేదవారి కోసం ఆరోగ్యశ్రీ పథకంలో గుండె సంబంధిత శస్త్ర చికిత్సలు చేసేందుకు ఆధునిక టెక్నాలజీతో పరికరాలను అందుబాటులోకితెచ్చామన్నారు పట్టణంలోని జ్యోతి హాస్పిటల్ వైద్యులు డాక్టర్ ముువ్వా రామారావు జీవన్ జ్యోతి లు. గురువారం స్థానికంగా ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ 27 ఏళ్ల క్రితం ఆస్పత్రి నిర్మించిన మొదట్లో కొందరు పనిగట్టుకుని తమపై లేనిపోని అపోహలు సృష్టించారని అయినా వాటిని తట్టుకుని పేదలకు వైద్యం అందించేందుకు తామెప్పుడు ముందు ఉన్నామన్నారు. వైద్యం అంటే కేవలం సంపాదన మాత్రమే కాదని, పేదలకు సేవ చేసే మాహత్భాగ్యంగా పనిచేస్తున్నామన్నారు. వృత్తిలో సంతృప్తితో ఉన్నామన్నారు. 27 ఏళ్లుగా వైద్యరంగంలో నెంబర్ వన్ స్థానంలో కొనసాగేందుకు పట్టుదలతో కృషి చేశామన్నారు.

ఉమ్మడి రాష్ట్రంలోనే మొట్టమొదట బ్లడ్ బ్యాంక్ ఏర్పాటు చేసిన ఘనత తమదే నన్నారు. మిర్యాలగూడలో మొట్టమొదట అంబులెన్స్ సౌకర్యం ఏర్పాటు చేసింది తామేనన్నారు. అప్పటివరకు కొందరు డాక్టర్లు అనుసరిస్తున్న ఆర్ ఎం పి లకు కమిషన్ ఇచ్చే వ్యవహార శైలికి తాము దూరం అన్నారు. ఎన్నో క్లిష్టమైన ఆపరేషన్లు విజయవంతంగా పూర్తి చేసి ప్రజల ఆదరాభిమా నాలను చురగొన్న తాము పేద ప్రజలకు గుండె జబ్బులకు శస్త్ర చికిత్సలు అందించేందుకు అత్యాధునిక మిషన్లను ఏర్పాటు చేశామన్నారు. ఆరోగ్యశ్రీలో పేదలకు వైద్య సేవలు అందుబాటులోకి తీసుకొచ్చామన్నారు. కార్డియాలజిస్ట్ డాక్టర్ వెంకటేష్ మాట్లాడుతూ ఈ మధ్యకాలంలో వయసుతో సంబంధం లేకుండా గుండెపోటులు అధికమయ్యాయని, సకాలంలో తీసుకువస్తే తాము పేషెంట్ల ప్రాణాలు నిలిపేలా కృషి చేస్తామన్నారు. 40 సంవత్సరాల పైబడిన వారు తప్పనిసరిగా ముందస్తు పరీక్షలుచేంయించుకోవాలని కోరారు. గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ డాక్టర్ శ్రీహర్ష మాట్లాడుతూ లాప్రోస్కోపీ తో క్లిష్టమైన ఆపరేషన్ విజయవంతంగా చేస్తున్నామన్నారు. లివర్ ప్యాంక్రియాస్ క్యాన్సర్లను సమర్థవంతంగానివారించేలా అధునాతన వైద్యం అందిస్తున్నామన్నారు. సంతాన లేమి దంపతుల కోసం ఐవీఎఫ్ ఫెర్టిలిటీ సెంటర్ ను ఏర్పాటు చేశామన్నారు. ఈ రంగంలో ఆల్ఇండియాలో నాలుగో స్థానంలో ఉన్న డాక్టర్ అమూల్యను తమ ఆసుపత్రిలోఅందుబాటులో ఉంచామన్నారు. ప్రజలు జ్యోతి ఆసుపత్రిలోనిసౌకర్యాలనుఉపయోగించుకొవాలని కోరారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ ఆదిల్ భాష, డేగ వీటి తదితరులు పాల్గొన్నారు.

# సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం 8వ వార్షికోత్సవ మహాసభ కరపత్రం ఆవిష్కరణ

**- మహాసభల కరపత్రం ఆవిష్కరిస్తున్న శీర్షిక వైద్యుల సంఘం నాయకులు**



**ఆలేరు, ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** ఆర్ఎంపీ, పీఎంపీ లకు గుర్తింపు కల్పించేందుకు పోరాటం చేస్తున్న యాదాద్రి భువనగిరి జిల్లా సుశ్రుత గ్రామీణ వైద్యుల సంఘం ఎనిమిదవ వార్షికోత్సవ మహాసభ ఈనెల 22న నిర్వహించనున్నట్లు ఆ సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల లక్ష్మయ్య గౌడ్ తెలిపారు. మహాసభకు సంబంధించిన కరపత్రాన్ని ఆలేరు పట్టణంలో అట్టహాసంగా ఆవిష్కరించారు. ఈ వార్షికోత్సవ మహాసభకురాష్ట్ర గౌరవాధ్యక్షులు పొనుగోటి హనుమంతరావు, ప్రభుత్వ విప్, ఆలేరు శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి, తుంగతుర్తి ఎమ్మెల్యే మందుల సామిల్, భువనగిరి మాజీ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ జిల్లా కలెక్టర్ ఎం. హనుమంతరావు, డీసీపీ అక్షయ యాదవ్, భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ మనోహర్, నల్గొండ-రంగారెడ్డి మదర్ డైరీ చైర్మన్ గుడిపాటి మధుసూదన్ రెడ్డి లు ఈ మహాసభకు హాజరుకానున్నారని తెలిపారు. గ్రామీణ వైద్యుల హక్కుల సాధనలో ఈ మహాసభ ఒక ప్రధాన మైలురాయిగా నిలవనుందని సంఘం ప్రతినిధులు పేర్కొన్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జిల్లా ప్రధాన కార్యదర్శి కందికట్ల లక్ష్మయ్య గౌడ్ గారు హాజరయ్యారు. అలాగే, ఆలేరు మండల గ్రామీణ వైద్యుల సంఘం అధ్యక్షుడు చింతకింది శివ కిరణ్, ప్రధాన కార్యదర్శి అంకం శ్రీనివాస్, రాష్ట్ర ఈసీ మెంబర్ చింతకింది మురహరి, జిల్లా ఉపాధ్యక్షులు సిహెచ్. వెంకటయ్య, సిహెచ్. వెంకటేష్, ఎం. వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# ఒలంపియాడ్ లో శ్రీ స్వామినారాయణ్ గురుకుల్ విద్యార్థుల ప్రభంజనం



**చివ్వెంల ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి):** చివ్వెంల మండలం గుంద్రుగొండ గ్రామం సమీపంలో నీ శ్రీ స్వామి నారాయణ్ గురుకుల్ పాఠశాల విద్యార్థులు ఇండియన్ నేషనల్ టాలెంట్ సెర్చ్ ఒలంపియాడ్ పోటీ పరీక్షలలో అద్భుతమైన ప్రతిభ కనబరిచినట్లుగా పాఠశాల ప్రిన్సిపాల్ సి హెచ్.శ్రీనివాస్ ఆనంద్ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ సి హెచ్.శ్రీనివాస్ ఆనంద్,పూజ్య పాద మంత్రస్వరూప్ దాస్ జి స్వామీజీ,కృష్ణమూర్తి స్వామీజీలు మాట్లాడుతూ లెవెల్-1,లెవల్-2 లో అర్హత సాధించిన విద్యార్థులు 478 అందులో 265 మంది విద్యార్థులు వివిధ విభాగాలలో ఉత్తమ ప్రతిభ కనబరిచారని తెలియజేశారు .అనంతరం విజయం సాధించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేయడం జరిగింది. ఇంతటి గొప్ప విజయానికి కారకులైన ఉపాధ్యాయ బృందాన్ని, తల్లిదండ్రులను ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ హార్దిక్,ఉపాధ్యాయ బృందం విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో చేర్పించండి

**బడిబాట కార్యక్రమంలో మండల విద్యాధికారి బాలు నాయక్**



**మిర్యాలగూడ,ఏప్రిల్ 17, ( ప్రజాజ్యోతి ):** అన్ని సౌకర్యాలు ఉన్న ప్రభుత్వ పాఠశాలలోనే విద్యార్థులను చేర్పించాలన్నారు మిర్యాలగూడ మండల విద్యాశాఖ అధికారి లావూరి బాలు నాయక్. గురువారం ప్రాథమికోన్నత పాఠశాల గాంధీ పార్క్ పాఠశాల ఉపాధ్యాయులు విద్యార్థుల తో కలిసి ముందస్తు బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభిస్తూ సుందర్ నగర్ లో ఇంటింటి ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపాఠశాలలోని ఉపాధ్యాయులందరూ ఒక్కొక్కరు ఐదు మంది కంటే ఎక్కువ మంది విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేస్తూ వచ్చే విద్యా విద్యా సంవత్సరానికి ఒక్కో పాఠశాలలో వంద మందికి పైగా జాయిన్ చేయవలసిందిగా కోరారు. ఈ సందర్భంగా పాఠశాలలో మౌలిక వసతులు టాయిలెట్లు ఏర్పాటుకు ఎమ్మెల్యే, ఇతరఉన్నతాధికారుల సహకారం తో వీలైనంత త్వరగా పనులు చేసే విధంగా కృషి చేస్తానని తెలిపారు. ప్రభుత్వ పాఠశాలలో చాలామంది ఉన్నత అర్హతలు కలిగిన ఉపాధ్యాయులు ఉన్నారని, కావున ప్రైవేట్ పాఠశాలలకు వెళ్లే విద్యార్థులు మరియు అసలే బడికిపోని విద్యార్థులందరినీ మన ప్రభుత్వ పాఠశాలలో జాయిన్ చేసి వారి యొక్క విద్యాభివృద్ధికి తోడ్పడాలని కోరారు. ప్రభుత్వ పాఠశాలలో ఉచితంగా మధ్యాహ్న భోజనం రాగి జావ కోడిగుడ్లు రెండు జతల యూనిఫామ్ ఇవ్వడం జరుగుతున్నది అని తెలిపారు. ఈ అవకాశాలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కురువ,ఉపాధ్యాయులు ప్రవీణ్, రామ్ రెడ్డి, నిర్మల ,పార్వతి ,ఎలీషా, వెంకటరమణాచారి, రమేష్,శ్రీనివాసరెడ్డి ,శ్రీనివాస్, పద్మ, సలీమా, సరిత, రజిత, సైదులు ,వెంకన్న, సంధ్య, రజియా బేగం, మధు, సౌమ్య, నాగమణి ,కిరణ్ ,వంశీ, విద్యార్థుల తల్లిదండ్రులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఈజీఎస్ పని స్థలాన్ని సందర్శించిన - ఎంపీడీవో



**చందూరు ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** చందూరు మండలం శిర్ధపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఈజీఎస్ పని స్థలాన్ని సందర్శించారు, వేతనదారులకు, వేతన రేటు రూపాయలు 307 గురించి ప్రేరణ కలిగించిన చందూరు మండల ఎంపీడీవో. వేతనదారులకు ప్రతిరోజు ఐదు గంటల కొలతలు పని గంటల ప్రకారం పని చేయడానికి శ్రమకు ప్రేరేపించబడింది. రోజువారీ రూపాయలు రోజుకు 307/-, జిపి 100 కి అదనపు శ్రమను సమీకరించి బడింది. ఈ కార్యక్రమంలో చందూరు మండల ఎంపీడీవో వై యాదగిరి, ఏపీవో శ్రీనివాస్, పిఎస్ వేణు, ఎఫ్ ఏ అరుణ, పాల్గొనడం జరిగింది.

## డ్రంక్ అండ్ డ్రైవ్ లో ఒకరికి జైలు శిక్ష

**- 2000 రూపాయల జరిమానా**

**- సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి బి.వి.రమణ**




సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ **17(ప్రజాజ్యోతి):**మద్యం సేవించి వాహనం నడిపిన వ్యక్తికి ఒకరోజు జైలు శిక్షతో పాటు రెండు వేల రూపాయల జరిమానా విధించిన సంఘటన గురువారం సూర్యాపేట పట్టణంలోోటుచేసుకుంది.సూర్యా పేట ట్రాఫిక్ ఎస్ఐ ఆర్.సాయిరాం తెలిపిన వివరాల ప్రకారం .బుధవారం సూర్యాపేట పట్టణంలోని పలు ప్రాంతాలలో సూర్యాపేట ట్రాఫిక్ పోలీసుల ఆధ్వర్యంలో వాహనాలు తనిఖీ చేసి డ్రంక్ అండ్ డ్రైవ్ నిర్వహించగా మద్యం తాగి వాహనం నడుపుతూ పట్టుబడిన వారిని గురువారం సూర్యాపేట ద్వితీయ శ్రేణి న్యాయమూర్తి శ్రీ బి.వి.రమణ ఎదుట ప్రవేశ పెట్టగా సదరు వ్యక్తికి ఒక రోజు జైలు శిక్ష మరియు రెండువేల రూపాయల జరిమానా విధిస్తూ ఆదేశాలు జారీ చేశారు.మద్యం సేవించి వాహనాలు నడుపుతూ ప్రమాదాలకు కారణమైతే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని సూర్యాపేట ట్రాఫిక్ ఎస్ ఐ ఆర్.సాయి రామ్ ఈ సందర్భంగా తెలియజేశారు.

## చండూరు మున్సిపాలిటీలో బస్సు డిపో ఏర్పాటు చేయాలి - నేరెళ్ల ప్రభుదాస్




**చండూరు ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):**మునుగోడు నియోజకవర్గం బహుజన సమాజ్ పార్టీ ఇన్చార్జి నేరెళ్ల ప్రభుదాస్ మాట్లాడుతూ.. చండూరు మండలం దినదినం అభివృద్ధి చెందుతుంది. అయినప్పటికీ చండూరు మున్సిపాలిటీలో బస్ డిపో ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని కోరుతున్నాం అని ఆయన అన్నారు. అదేవిధంగా రాబోయే రోజులల్లో చండూర్ నుండి శివన్న గూడెం ఇబ్రహీంపట్నం మీదుగా హైదరాబాద్ వరకు రోడ్డు మార్గం ప్రజల కాలాన్ని వృధా చేయకుండా ఈ ప్రయాణ మార్గం ప్రయోజనకరంగా, ప్రజలకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఉంటుందని ఆయన అన్నారు. ఎందుకంటే ఈ రోడ్డు మార్గం ప్రయాణం చండూరు నుండి ఇబ్రహీంపట్నం మీద గా హైదరాబాదు తక్కువ కాలం లో ప్రయాణం చేయవచ్చని ఆయన అన్నారు. చండూర్ నుంచి మాల్ మీదుగా హైదరాబాద్ కు అదేవిధంగా చండూర్ నుండి చౌటుప్పల్ మీదుగా హైదరాబాద్ కు ఎక్కువ సమయం పడుతుందని ఆయన అన్నారు. అందువలన అధికారులు స్పందించి చండూర్ నుండి శివన్న గూడెం మీదుగా ఇబ్రహీంపట్నం హైదరాబాద్ కు బస్సుల సంఖ్య పెంచాలని కోరుతున్నానని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో కత్తుల పరమేష్, సామ్రాట్ కిరణ్, అనేపాక శంకర్, నియోజకవర్గ కమిటీ

## స్పీకర్ డిలైట్ ఇన్స్టిట్యూషన్ లో బి. గిరి ఆధ్వర్యంలో కంప్యూటర్ నేర్పబడును

**చండూరు ఏప్రిల్ 16 (ప్రజా జ్యోతి):** చండూరు మున్సిపాలిటీ లోని సాయి దుర్గ కాంప్లెక్స్ లో ఇంగ్లీష్ లెక్చరర్ బొట్ట గిరి ఇటీవల స్పోకెన్ ఇంగ్లీష్ ప్రారంభించారు. ఈ స్పీకర్ డిలైట్ ఇన్స్టిట్యూట్లో ఏప్రిల్ 20న కంప్యూటర్ క్లాసులు ప్రారంభం కానున్నాయి. చండూరు పరిసర ప్రాంత విద్యార్థులు సద్వినియోగం చేసుకొని మీ భవిష్యత్తు కు బాట వేసుకోవాలని కోరుచున్నాము. సంప్రదించవలసిన వివరాలు: 9515418923.



# భూసమస్యల పరిష్కారమే లక్ష్యంగా భూభారతి చట్టం

**రాష్ట్ర ప్రభుత్వం రైతులకు మేలు చేసేందుకే భూభారతి చట్టం. పేద ప్రజల సంక్షేమమే మా ప్రభుత్వ లక్ష్యం దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్**





**మల్లేపల్లి,ఏప్రిల్ 17, ( ప్రజా జ్యోతి):** మండల కేంద్రంలోని భూభారతి చట్టం( భూమి హక్కుల రికార్డు చట్టం-2025 ) పై రైతులకు అవగాహన కల్పించేందుకు ఉద్దేశించి గురువారం నుండి ప్రారంభమైన అవగాహన కార్యక్రమంలో భాగంగా దేవరకొండ డివిజన్ కొండమల్లేపల్లి తహసిల్దార్ కార్యాలయ ఆవరణలో ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్యఅతిథిగా దేవరకొండ శాసనసభ్యులు బాలునాయక్ హాజరయ్యారు. బాలు నాయక్ మాట్లాడుతూ పేద రైతుల కోసం భూ భారతి చట్టం వచ్చిందని ఎమ్మెల్యే అన్నారు. రైతులకు సంబంధించిన ఏ సమస్య అయినా భూ భారతి ద్వారా పరిష్కారం అవుతుందని తెలిపారు. రైతులకు మేలు జరిగేలా, ఎలాంటి భూ వివాదాలు లేని గ్రామాలను తీర్చిదిద్దేందుకు ఎన్నో రోజులు సమాలోచనలు చేసి మేధావులు, అధికారులు అందరితో చర్చించి రాష్ట్ర ప్రభుత్వం భూ భారతీ చట్టాన్ని తీసుకొచ్చిందన్నారు. ముందుగా రాష్ట్రంలోని నాలుగు జిల్లాలోని నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టుగా అమలు చేసిన తర్వాత ఈ చట్టాన్ని శాసనసభలో ప్రవేశపెట్టడం జరిగిందని, ఈ చట్టంతో 80% సమస్యలు తహసిల్దార్ ద్వారా పరిష్కారం అవుతాయని ,తక్కిన 20% ఆర్డిఓ లేదా జిల్లా కలెక్టర్ ద్వారా పరిష్కారం అవుతాయన్నారు. భూభారతి ద్వారా కోర్టు కేసుల సమస్యల పరిష్కారానికి కూడా అవకాశం ఉందని, జూన్ 2 నుండి భూభారతి పోర్టల్ పూర్తిగా వినియోగంలోకి వస్తుందని అన్నారు. భూభారతి చట్టంపై విస్తృత ప్రచారం కల్పించాలని, రైతులందరూ చట్టం గురించి తెలుసుకోవాలని, దీన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు. గతంలో ధరణి వల్ల అనేక సమస్యలు ఉండేవని ,వీటన్నింటిని దృష్టిలో ఉంచుకొని పేద రైతులకు మేలు చేసేందుకే ప్రభుత్వం భూ భారతి చట్టాన్ని తీసుకువచ్చిందని ఆయన తెలిపారు.రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమంలో భాగంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నదని, ఇందుకుగాను రాష్ట్ర ప్రభుత్వం ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా సన్న ధాన్యం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ ఇచ్చి వరి ధాన్యం కొంటున్నదని, ఆ ధాన్యాన్ని సన్న బియ్యంగా మార్చి పేద ప్రజలకు ఉచితంగా పంపిణీ చేస్తున్నదని తెలిపారు. నియోజకవర్గానికి 3500 చొప్పున ఇందిరమ్మ ఇండ్లను ఇస్తున్నామని, ఎవరు చేయనివిధంగా కులగనన చేపట్టడం జరిగిందని, అలాగే ఎస్సీ వర్గీకరణను తమ ప్రభుత్వం తీసుకువచ్చిందని తెలిపారు. ఈ పథకాలన్నింటిని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.

జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లాడుతూ భూభారతి చట్టం పేద రైతులకు చేరేలా అవగాహన కల్పించాలని అన్నారు .ఈ చట్టం ద్వారా వికేంద్రీకరణ కల్పించడం జరిగిందని, ధరణిలో 35 మాడ్యూల్స్ ఉండగా, భూభారతిలో కేవలం 6 షెడ్యూళ్లు మాత్రమే ఉన్నాయని, భూ భారతిలో సమీకృత సమస్యల పరిష్కారానికి అవకాశం ఉందన్నారు. నాలుగు నెలలుగా అందరి అభిప్రాయాలు సేకరించిన తర్వాత ఈ చట్టాన్ని తీసుకురావడం జరిగిందని, భూములకు సంబంధించి నక్ష, సర్వేనెంబర్, ఇతర వివరాలన్నీ శాస్త్రీయమైన పద్ధతిలో భూ భారతిలో పొందుపరచడం జరిగిందని కలెక్టర్ తెలిపారు. మ్యుటేషన్లకు సంబంధించి 30 రోజుల్లో కాకుంటే ఆటోమేటిక్ గా 31వ రోజు మ్యుటేషన్ అవుతుందని, అలాగే భూ భారతి చట్టంలో రెవెన్యూ రికార్డులను అప్డేట్ చేసుకునే అవకాశం ఉందని, ఇదొక చారిత్రాత్మక అడుగు అని అన్నారు. అలాగే కోర్టులో పెండింగ్ లో ఉన్న కేసులు సైతం పరిష్కారానికి భూ భారతిలో అవకాశం ఉందని, రాష్ట్ర ప్రభుత్వం న్యాయ సహాయం కోరిన వారికి ఉచితంగా న్యాయవాదిని కూడా అందిస్తుందని తెలిపారు. ఆధనపు కలెక్టర్ జె. శ్రీనివాస్ మాట్లాడుతూ ధరణి పోర్టల్ లో 35 మాడ్యూల్స్ ఉండగా, భూభారతి పొరటల్ లో ఆరు షెడ్యూల్స్ ఉన్నాయని, భూ భారతిపై అవగాహన కోసం ఈ నెలాఖరు వరకు అన్ని మండల కేంద్రాలలో అవగాహన సదస్సు లు నిర్వహించడం జరుగుతుందని, వీటిని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. భూ భారతిలో రైతు సమస్యలు పరిష్కారం కాకపోతే అప్పీల్ కు వెళ్లే అవకాశం కూడా ఉందని అన్నారు. అంతకుముందు దేవరకొండ ఆర్డీవో రమణారెడ్డి, అడిషనల్ ఎస్పీ మౌనిక, కొండమల్లేపల్లి ప్రత్యేక అధికారి,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి తదితరులు భూభారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. తహసిల్దార్ హుస్సేన్, మార్కెట్ కమిటీ చైర్మన్ ,ఇతర ప్రజాప్రతినిధులు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## రైతులను ఇబ్బంది పెట్టొద్దు...!

- **మద్దతు ధర చెల్లింపు, ధాన్యం తరలింపు పకడ్బందీగా చేపట్టాలి**
- **మార్కెట్లో నూతన గోదాంల ఏర్పాటు పై చర్చ**
- **అవంతిపురం మార్కెట్ యార్డ్ పరిశీలించిన ఎమ్మెల్యే బిఎల్ఆర్,సబ్ కలెక్టర్**





**మిర్యాలగూడ, ఏప్రిల్ 17,( ప్రజాజ్యోతి ):** ధాన్యం కొనుగోలు రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగొద్దన్నారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). గురువారం సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ తో కలిసి అవంతిపురం మార్కెట్ యార్డులో ఏర్పాటుచేసిన ఐకెపి సెంటర్లను పరిశీలించారు.మార్కెట్ యార్డు లోని పరిసరాలు సందర్శించి రైతులతో కలిసి మాట్లాడారు. ధాన్యం కొనుగోలు తీరును పరిశీలించారు . ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాతావరణ పరిస్థితులు మారుతున్నందువలన ధాన్యం వర్షంపాలు కాకుండా తగిన చర్యలు తీసుకోవాలన్నారు.అనంతరం అధికారులతో సమావేశం ఏర్పాటు చేశారు. మార్కెట్ లో నూతన గోదామ్ లు ఏర్పాటు పై చర్చించారు . శనివారం, మంగళవారం నిర్వహించే పశువుల సంతకి వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని ఏర్పాట్లు చేయాలని సూచించారు . ఈ కార్యక్రమంలో మార్కెట్ అధికారులు,నాయకులు, బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.

## చండూరు నూతన మున్సిపల్ కమిషనర్ గా: ఆర్.పుష్పలత

**చండూరు ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** నల్గొండ జిల్లా చండూరు మున్సిపల్ కమీషనర్ గా ఆర్.పుష్పలత బాధ్యతలు స్వీకరించారు. వీరు నల్గొండ అడిషనల్ మున్సిపల్ కమిషనర్ గా విధులు నిర్వహిస్తూ బదిలీ పై ఇక్కడకు వచ్చారు. ఇక్కడ పని చేసిన కమీషనర్ మున్వీర్ ఆలీ సెలవులపై వెళ్ళారు.



# మార్పు కనబడటం లేదు..ఇక వెంట పడుడే...!


**- ఎమ్మెల్యే బి ఎల్ ఆర్**
**- మున్సిపల్ పనులపై రెండ్రోజులకోసారి రివ్యూ**
**- పనులలో నిర్లక్ష్యం చేసే వారిపై వేటు తప్పదు**
**- సబ్ కలెక్టర్ తో కలిసి ఎమ్మెల్యే ప్రత్యేక మున్సిపల్ సమావేశం**



**మిర్యాలగూడ, ఏప్రిల్ 17,( ప్రజాజ్యోతి ):** సమావేశాల్లో వినటం...తల ఆడియటమే తప్పా...పట్టణ అభివృద్ధి పనుల్లో మార్పు కనబడటం లేదని.. ఇకపై రెండు రోజులకు ఒకసారి రివ్యూ సమావేశాలు పెట్టి.. పనుల్లో నిర్లక్ష్యం వహించే వారిపై వేటు తప్పదని మున్సిపల్ అధికారులను, సిబ్బందిని ఘాటుగా హెచ్చరించారు మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి ( బిఎల్ఆర్ ). గురువారం స్పెషల్ అధికారి సబ్ కలెక్టర్ అమిత్ నారాయణ్ తో కలిసి స్థానిక మున్సిపల్ కార్యాలయం లో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూపట్టణంలోని పారిశుధ్యం, డ్రైనేజ్, వాటర్, ఎలక్ట్రికల్ సప్లయ్, స్ట్రీట్ లైట్స్ ఇతర కార్యక్రమాల గురించి చర్చించారు. పట్టణంలోని ప్రజలు రద్దీగా ఉండే ప్రధాన ప్రాంతాలైన డాక్టర్స్ కాలని, కూరగాయల మార్కెట్, బస్టాండ్ ఇతర ప్రదేశాలలో డ్రైనేజ్ గానీ, చెత్త గానీ లేకుండా శుభ్రంగా ఉంచాలని సూచించారు. అలాగే పట్టణంలో స్ట్రీట్ లైట్స్ లేని ప్రతీ వార్డ్ లోవెంటనే స్ట్రీట్ లైట్స్ ఏర్పాటు చేయాలని సూచించారు. పట్టణంలో దోమలు కూడా అధికంగా ఉన్నాయని ప్రజలు ఫిర్యాదు చేస్తున్నారని, పట్టణం లోని ప్రధాన కాలువలనీ జెసిబి లు పెట్టి పూర్తిగా శుభ్రం చేయాలన్నారు. అలాగే పట్టణంలో నీటి సమస్యలు ఎక్కడ ఉన్నా తక్షణమే పరిష్కరించాల న్నారు. ఈ సమస్యలపై ప్రతిసారి మీటింగ్ తాను చెప్పడం, మీరు వినడం పోవడం అవుతుంది గాని పట్టణంలో ఎలాంటి మార్పు కనిపించట్లేద న్నారు.అధికారులు, సిబ్బంది పనులలో నిర్లక్ష్యం వలన మిర్యాలగూడ పట్టణ సుందరీకరణ ఆలస్యం అవుతుందన్నారు. ఇలాగే చేస్తే వెంటనే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు .ఇకపై ప్రతి 48 గంటలకు ఒకసారి డే బై డే మున్సిపల్ ఆఫీస్ లో రివ్యూ మీటింగ్ పెడతామన్నారు. రోజు వారి చేసిన పనుల అప్డేట్స్ తమకు తెలియజేయాల న్నారు. మూడు నెలల్లో పట్టణంలో మార్పు కనిపించాలన్నారు. ప్రజల నుండి ఎలాంటి ఫిర్యాదులు లేకుండా పనిచేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ ఎండీ యూసుఫ్, తహసిల్దార్ హరిబాబు, నాయకులు మరియు బి ఎల్ ఆర్ బ్రదర్స్ పాల్గొన్నారు.



# వివాహ వేడుకల్లో పాల్గొన్న యువజన కాంగ్రెస్ నాయకులు



**మల్లేపల్లి,ఏప్రిల్ 17, ( ప్రజా జ్యోతి ):** మండల కేంద్రంలోని చిన్న అడిశర్లపల్లి గ్రామపంచాయతీ బుడ్డోని తండకు చెందిన ఇస్లావత్ పాండు విజయ గార్ల ద్వితీయ కుమార్తె వివాహానికి హాజరై నూతన వధూవరులను శుభాకాంక్షలు తెలిపిన యువజన కాంగ్రెస్ నియోజకవర్గ నాయకులు కొర్ర నాగరాజు నాయక్, మల్లేపల్లి మండల బంజారా సేవా సంఘం ప్రధాన కార్యదర్శి ఇస్లావత్ సురేష్ నాయక్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు మంగ్యా నాయక్, మాజీ సర్పంచ్ గడ్డం శ్రీరాములు, యువజన కాంగ్రెస్ నాయకులు కొర్ర మాకట్ లాల్ వారితో పాటు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ జయంతి సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వ్యాసరచన పోటీలు బహుమతులు ప్రదానం



**మఠంపల్లి ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి**మఠంపల్లి మండలం లోని పెదవీడు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు అంబేద్కర్ జీవిత చరిత్ర అనే అంశంపై వ్యాసరచన పోటీలు భారత రాజ్యాంగం దానివల్ల ఉపయోగాలు అనే అంశంపై ఉపన్యాస పోటీలు నిర్వహించబడ్డాయి.పై రెండు అంశాల్లో జరిగిన పోటీల్లో ప్రథమ ద్వితీయ కన్సోలేషన్ బహుమతులను విద్యార్థులకు ప్రకటించడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధాన ఉపాధ్యాయులు కిత శ్రీనివాసరావు,మెగా న్యూస్ రిపోర్టర్ చిలక సైదయ్య,పాఠశాల సోషల్ ఉపాధ్యాయులు గురు ప్రసాద్ సమన్వయకర్తగా వ్యవహరించారు.ఈ సందర్భంగా మెగా డిజిటల్ న్యూస్ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జి మాట్లాడుతూ విద్యార్థిని విద్యార్థులలో నైపుణ్యం వెలికితీసి వారికీ ప్రోత్సహం అందజేసేందుకు చిరుప్రయత్నంగా ఈ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని రాబోయే రోజులలో ఇంకా మంచి కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు.వ్యాసరచన మరియు వకృత పోటీలు పోటీలలో ప్రథమ ద్వితీయ మరియు కన్సోలేషన్ బహుమతులు పొందిన విద్యార్థులకు పాఠశాలలో జయహెూ లారీ డ్రైవర్ అసోసియేషన్ ఇంచార్జ్ వారి సౌజన్యంతో బహుమతి ప్రధానం చేయడమైనది ఇట్టి బహుమతులు పొందిన హకీముల స్టెల్లా లక్ష్మీ పవన్ మొదలైన విద్యార్థులు దాతల చేతుల మీదుగా మెమొంటోళ్లు సేకరించారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కీతా శ్రీనివాస రావు మెగా డిజిటల్ న్యూస్ రిపోర్టర్ చిలక సైదయ్య,యోగా గురువు మద్దుల నాగరాజు జయహెూ లారీ డ్రైవర్స్ అసోసియేషన్ తరపున ఉపేందర్, సాయి,శేషు, మఠంపల్లి ఇంచార్జి రాంబాబు, వీరబాబు స్వామి,పాఠశాల ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు తెలుగు టీచర్ శ్రీమతి భవాని,శ్రీమతి ఎం నాగలక్ష్మి, జి ఉపేందర్ రెడ్డి, ఆరే యుగంధర్ రెడ్డి, ఎన్ జ్యోతి బాబు, ఆర్ సైదులు, బి రాజా, శ్రీమతి స్టెల్లా, శాంత కుమారి, బి ప్రభాకర్ రెడ్డి, పి. శ్రీను, కె. బాబు మొదలైనవారు పాల్గొన్నారు.

# భూ భారతి చట్టం చారిత్రాత్మక చట్టం

**- దేవరకొండ శాసనసభ్యులు బాలు నాయక్..**



**దేవరకొండ, ఏప్రిల్ 17(ప్రజా జ్యోతి )** భూ భారతి చట్టం( భూమి హక్కుల రక్షణ చట్టం- 2025 ) పై ఏర్పాటు చేసిన అవగాహన కార్యక్రమాల్లో భాగంగా గురువారం ఆయన దేవరకొండ రైతు వేదికలో ఏర్పాటుచేసిన అవగాహన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు .ప్రతి రైతుకు మేలు జరిగే లా రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని తీసుకొచ్చిందని, రైతుల భూముల సమస్యలను భూ భారతి ద్వారా పరిష్కరించుకోవచ్చని తెలిపారు. రైతుల భూ సమస్యలతోపాటు, ఇండ్ల స్థలాలకు సంబంధించిన సమస్యలను దీని ద్వారా పరిష్కరించుకోవచ్చని అన్నారు. గ్రామంలో సమస్యలన్నీటిని రెవెన్యూ వ్యవస్థ ద్వారా పరిష్కరించుకునేలా రాష్ట్ర ప్రభుత్వం గ్రామ పరిపాలన అధికారులను ఏర్పాటు చేస్తున్నదని తెలిపారు. భూ భారతి చట్టంపై గ్రామ గ్రామాన రైతులకు చెప్పాల్సిన అవసరం ఉందని, 100 సంవత్సరాల వరకు ఈ చట్టం ఉపయోగపడుతుందని ఆయన చెప్పారు. భూభారతి చట్టంలోని సెక్షన్లు, షెడ్యూళ్లు అందరికీ అర్థమయ్యే విధంగా సులభమైన రీతిలో చట్టాన్ని తీసుకురావడం జరిగిందని ,రైతులు దీనిని పూర్తిస్థాయిలో సద్వినియోగం చేసుకోవాలని కోరారు . చట్టం చేసే ముందు రాష్ట్రంలోని నాలుగు జిల్లాలలోని, నాలుగు మండలాలలో పైలెట్ ప్రాజెక్టుగా దీనిని అమలు చేయడం జరిగిందని తెలిపారు. ధరణి పోర్టల్ లో ఉన్న ఇబ్బందులను అధిగమించేందుకు అనేక ప్రయోజనాలను ఈ చట్టంలో కల్పించడం జరిగిందని ,ఇకపై భూములకు సంబంధించి ఎలాంటి వివాదాలు లేని రాష్ట్రంగా తెలంగాణను తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ఈ చట్టాన్ని తెచ్చిందని ఆయన తెలిపారు.భూ భారతి చట్టంతో భూమి కలిగిన రైతులకు భూమి మీద హక్కును కల్పించే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చట్టాన్ని తీసుకువచ్చిందన్నారు. భూమి కలిగిన ప్రతి పేదవాడికి దీని వల్ల మేలు కలుగుతుందని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు ఉచితంగా సన్నబియ్యాన్ని పంపిణీ చేస్తున్నదని ,సన్నధాన్యం పండించిన రైతులకు మద్దతు ధరతో పాటు, 500 రూపాయల బోనస్ ఇస్తున్నదని, అదే ధాన్యాన్ని సన్న బియ్యంగా మార్చి పేదలకు పంచుతున్నట్లు తెలిపారు. సన్న బియ్యం పంపిణీ దేశంలో ఏ రాష్ట్రంలోనూ లేదని అన్నారు. దీంతోపాటు ఇందిరమ్మ ఇండ్లు, కులగనన, ఎస్సీ వర్గీకరణ వంటి అనేక కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్నదని తెలిపారు. రైతుల భూములకు భరోసా కల్పించే చట్టం భూభారతి చట్టమని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు.ధరణి పోర్టల్ లో లేని అనేక సమస్యలకు పరిష్కారం భూభారతి చట్టం ద్వారా దొరుకుతుందని, జూన్ 2 నుండి ఆన్లైన్లో భూభారతి చట్టం పోర్టల్ పనిచేస్తుందన్నారు.భూములకు సంబంధించిన సమస్యలపై రైతులు మీ -సేవలో లాగే భూ భారతి పోర్టల్ లో దరఖాస్తు చేసుకోవచ్చని, ఏదైనా సమస్య పరిష్కారానికి దరఖాస్తు చేస్తే నిర్దేశించిన సమయంలో పరిష్కరించడం జరుగుతుందని, ఒకవేళ పరిష్కరించలేక పోతే చాలాన్ ద్వారా చెల్లించిన మొత్తాన్ని తిరిగి చెల్లించడం జరుగుతుందని వెల్లడించారు.ధరణిలో వ్యవసాయ సబ్ డివిజన్స్ పై ఎలాంటి ప్రస్తావన లేదని , అయితే భూభారతి చట్టంలో సబ్ డివిజన్స్ పై ప్రత్యేక దృష్టి పెట్టడం జరిగిందన్నారు. ప్రతి సంవత్సరం డిసెంబర్ 31 న భూభారతి చట్టం లోని నిబంధనల ప్రకారం రికార్డులను అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. రైతులు ఇకపై బ్యాంకు రుణాలకు వెళ్ళినప్పుడు భూములకు సంబంధించిన కాగితాలను సమర్పించాల్సిన అవసరం లేదని, భూభారతి పోర్టల్ లో నమోదైన రికార్డుల ఆధారంగానే బ్యాంకు రుణాలు ఇస్తారని తెలిపారు. భూ భారతి చట్టంలోని ముఖ్యమైన అంశాలను ఆమె వివరిస్తూ భూ భారతి చట్టంలో మ్యుటేషన్లు ఆటోమేటిక్ గా అవుతాయని ,30 రోజుల్లో మ్యుటేషన్ కాకపోతే 31 వ రోజు ఆటోమెటిగ్గా మ్యుటేషన్ జరుగుతుందన్నారు. రిజిస్ట్రేషన్, మ్యుటేషన్, సాదా బైనామా కు సంబంధించిన వివరాలు అన్నింటిని రైతులు ఇతర రైతులతో పంచుకోవాలని, చట్టంపై అందరికీ పెద్ద ఎత్తున అవగాహన కల్పించాల్సిన అవసరం ఉందని అన్నారు. భూ భారతి చట్టంలోని అంశాలకు సంబంధించి ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే ఆర్డిఓ కార్యాలయాల్లో ఫిర్యాదుల విభాగాన్ని ఏర్పాటు చేయడం జరుగుతుందని, ఇక్కడ ఫిర్యాదులను సమర్పించి పరిష్కరించుకోవచ్చని, ఒకవేళ రైతులకు ఎవరికైనా న్యాయసహాయం అవసరమైతే ఉచిత న్యాయ సహాయాన్ని కూడా ప్రభుత్వం ఏర్పాటు చేస్తుందని కలెక్టర్ తెలిపారు.భూ భారతి చట్టం ద్వారా భూములకు సంబంధించిన అవినీతిని అరికట్టి, రెవెన్యూ శాఖను బలోపేతం చేయడానికి ఉపయోగపడుతుందన్నారు. అదనపు కలెక్టర్ జే. శ్రీనివాస్, దేవరకొండ ఆర్ డి ఓ రమణారెడ్డి లు భూ భారతి చట్టంపై రైతులకు అవగాహన కల్పించారు. స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## కస్తాల గ్రామంలో పోషణ పక్వాడ కార్యక్రమం



**చండూరు ఏప్రిల్ 17 (ప్రజా జ్యోతి):** చండూరు మండల పరిధిలోని కస్తాల గ్రామం లో గల అంగన్వాడీ కేంద్రంలో గురువారం పోషణ పక్వాడ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. గర్భిణీ స్త్రీలు బాలింత తల్లులకు అవగాహన కల్పిం చారు పోషకాహారం విలువలు మహిళలకు గుడ్లు ఆకుకూరల వల్ల అందుబాటు విలువలను వివరించారు ప్రతి ఒక్క మహిళ రాగులు సజ్జలు మొదలగు తృణ ధాన్యాలతో ఐరన్ పిండి పదార్థాలు అధికంగా లభిస్తాయి అని తెలిపారు. చిరుధాన్యాలను తప్పనిసరిగా మహిళలందరూ స్వీకరించి ఆరోగ్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో సిడిపిఓ, ఏసీడీపీఓ, అంగన్వాడీ టీచర్స్, ఆయాలు, గర్భిణీ స్త్రీలు, బాలింతలు, తల్లులు, తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి డ్రగ్స్ నివారించడంకై ప్రత్యేక బృందాలను కేటాయించాలి

**-డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ, గడ్డం వెంకటేష్**




**భూదాన్ పోచంపల్లి, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)**యువ చైతన్య సైకిల్ యాత్ర గురువారం రోజున భూదాన్ పోచంపల్లి మండలానికి చేరుకున్నరు. ఈ సందర్భంగా మాట్లాడుతూ యాదాద్రి భువనగిరి జిల్లాలో వందల కోట్ల విలువ చేసే డ్రగ్స్ గంజాయి పట్టుబడుతున్న అధికారులు నామమాత్రం చర్యలు తప్ప దీర్ఘకాలిక చర్యలు తీసుకోవడంలో విఫలమవుతున్నారని దీనిపై ప్రత్యేకమైన బృందాలను ఏర్పాటు చేయాలని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పల్లె మధుకృష్ణ, గడ్డం వెంకటేష్ డిమాండ్ చేశారు. డ్రగ్స్ గంజాయిని ఎప్పటికప్పుడు నిర్మూలించకపోతే అనేకమంది యువత వారి జీవితాలు నాశనం అవుతాయని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి కవిడే సురేష్, జిల్లా కమిటీ సభ్యులు దుబ్బాక జగన్, బండారు శ్రవణ్, ఎండి సోహెల్, సిఐటియు మండల కన్వీనర్ మంచాల మధు, ఎస్ఎఫ్ఐ చౌటుప్పల్ మండల కార్యదర్శి తీగుళ్ల శ్రీనివాస్, హర్షవర్ధన్ రెడ్డి, చుక్క రజినీకాంత్, వంగూరి అనిల్ తదితరులు పాల్గొన్నారు.

# ఉచిత కంటి,జనరల్ వైద్య ఆరోగ్య చికిత్స శిబిరం

**గండూరి ట్రస్ట్ ,శ్రీధరీయం ఆయుర్వేద నేత్ర క్లినిక్ ఆధ్వర్యంలో**

**జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్**



**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి):**గండూరి ట్రస్ట్ ఆధ్వర్యంలలో ఏప్రిల్ 20 వ తేది ఆదివారం విద్యానగర్ 45 వ వార్డు లోని గండూరి జానకమ్మ –రామస్వామి వాటర్ ప్లాంట్ నందు,శ్రీధరీయం ఆయుర్వేద నేత్ర నిలయం,పంచకర్మ సెంటర్ ఆధ్వర్యంలో ఉచితంగా కంటి వైద్య,ఇతర ఆరోగ్య పరిక్షలు నిర్వహించబడునని జిల్లా చెస్ అసోసియేషన్ అధ్యక్షులు గండూరి కృపాకర్ తెలిపారు.గురువారం ఆయన విలేకరుల తో మాట్లాడుతూ ఆయుర్వేద వైద్యం నేడు అనేక ఆరోగ్య సమస్యలకు సరైన చికిత్స అందిస్తుందని అన్నారు. ఆదివారం ఉదయం 10 గంటల నుండి మధ్యాహ్నం 3 గంటలకు వరకు ఎటువంటి ప్రవేశ రుసుము లేకుండా వైద్య పరిక్షలు ఉచితంగా అంది స్తారని అన్నారు. సూర్యాపేట పట్టణ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసు కోవాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైద్యులు కృష్ణ దాస్ బ్రాంచ్ ఇంచార్జ్ పవ న్ కుమార్,మీలా వంశి,ముద్ద బిక్షపతి యాదవ్,జూలకంటి నాగరాజు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన తాసిల్దార్.



**మునగాల ఏప్రిల్ 17 ప్రజా జ్యోతి):-** మునగాల మండల కేంద్రంలోలో మరియు మొద్దుల చెరువు స్టేజి వద్ద మహిళా సమాఖ్య (ఐకెపి) ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని తాసిల్దార్ వి. ఆంజనేయులు ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో కోదాడ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ కాసర్ల కోటేశ్వరరావు, ఎంపీడీవో రమేష్ దీన్ దయాల్, మండల వ్యవసాయ అధికారి బుంగరాజు, ఏఈఓ లు రమ్య తేజ, భవాని నాగు, మాజీ వైస్ ఎంపీపీ కె. బుచ్చి పాపయ్య, మండల పార్టీ సీనియర్ నాయకులు, సామాజిక సేవా కార్యకర్త గంధం సైదులు, కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి వేనేపల్లి వీరబాబు, సుంకరి పిచ్చయ్య, కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులు కొమ్ము ఈదరావ్, నారాయణ గూడెం మాజీ సర్పంచ్ వెంకట్ రెడ్డి, ఐకెపి నిర్వాహకులు కిన్నెర సామ్రాజ్యం, నాగరాణి,జయశ్రీ ,అశ్విని సైదులు తదితరులు పాల్గొన్నారు.

# అణచివేత ధోరణిని సహించం

**-సోనియా రాహుల్ లపై వేసిన చార్జ్ షీట్ ను వెంటనే ఉపసంహరించుకోవాలి**
**- రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు**




**సూర్యాపేట జిల్లా ప్రతినిధి ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి):**కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం విపక్షాల గొంతు అణిచివేయాలని చూస్తోందని, దాంట్లో భాగంగానే సోనియా రాహుల్ గాంధీల పై అక్రమంగా కేసులు నమోదు చేసిందని, దానిని తీవ్రంగా ఖండిస్తున్నామని రాష్ట్ర కాంగ్రెస్ అధికార ప్రతినిధి చకిలం రాజేశ్వరరావు అన్నారు.గురువారం సూర్యాపేట జిల్లా కేంద్రంలో పోస్ట్ ఆఫీస్ ప్రధాన కార్యాలయం ఎదురుగా కేంద్ర ప్రభుత్వ నిరంకుశ వైఖరిని ఖండిస్తూ, కాంగ్రెస్ శ్రేణులు నిర్వహించిన మహాధర్నాలో ముఖ్య అతిథిగా హాజరైన ఆయన సమావేశాన్ని ఉద్దేశించి మాట్లాడారు.నేషనల్ హెరాల్డ్ పత్రిక ను జవహర్ లాల్ నెహ్రూ స్థాపించారని,అది కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో నిర్వహించారనీ,ఆ పత్రికను నష్టాలు రావడం వలన మూసివేయాలసి వచ్చిందనీ,ఆ ఆస్తులకు సంరక్షకులుగా ఉన్నటువంటి నేటి తరం కాంగ్రెస్ నేతలు,వాటిని ఇతరత్రా కార్యక్రమాలకు వాడుకుంటుంటే తప్పేమిటో చెప్పాలని బిజెపి నాయకులను ఆయన నిలదీశారు. ఇది కాంగ్రెస్ పార్టీ అంతర్గత వ్యవహారం అని,ఇతర పార్టీల అంతర్గత వ్యవహాంాల్లో తల దూర్చడం మంచిది కాదనీ ఆయన అన్నారు.బిజెపి ప్రభుత్వం చేస్తున్న తప్పిదాలను రాహూల్ గాంధీ ఎండ కడుతూంటే,ప్రజలలో ఎత్తి చూపుతుంటే, తట్టుకోలేక తీవ్ర అసహనంతో ఏం చేయాలో పాలుపోక దిక్కు తోచని స్థితిలో సోనియా రాహుల్ గాంధీల గొంతు నొక్కి తమ తప్పులను దాచే ప్రయత్నం చేస్తున్నారని చకిలం రాజేశ్వర రావు ఆగ్రహం వ్యక్తం చేశారు.నరేంద్రమోడీ తమ మనసులో మాట అని చెప్పడమే తప్ప,తన మనసు మాట ఎపుడూ వినరనీ చకిలం ఎద్దేవా చేశారు. ఒక్కసారైనా నరేంద్రమోడీ తన మనసు మాట వినే ప్రయత్నం చేయకుండా ఆత్మవంచన చేసుకుంటారని ఆయన దుయ్యబట్టారు.కాంగ్రెస్ పార్టీ శ్రేణులు సోనియా, రాహుల్ గాంధీల వెంట ఉన్నారనీ, ఈ బిజెపి ప్రేరిత ఇడి, ఐటి శాఖలు అక్రమ చార్జి షీట్ లతో ఏమి చేయలేరనీ, చట్టపరంగా న్యాయం పరంగా ఎదుర్కొంటామనీ చకిలం రాజేశ్వర రావు అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఈ బెదిరింపు రాజకీయాలు మానుకోవాలని హితవు పలికారు.ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు అంజద్ అలీ,కాంగ్రెస్ నాయకులు కక్కిరేణి శ్రీనివాస్,ఎలిమినేటి అభినయ్,బైరు శైలేందర్, కుమ్మరికుంట్ల వేణు గోపాల్, అలేటి మాణిక్యం, ధారావత్ వీరన్న నాయక్, చింతమళ్ళ రమేష్, పోలగాని బాలు గౌడ్, శబరీ నాథ్, నాగుల వాసు, రుద్రంగి రవి, నూకల సుదర్శన్ రెడ్డి, బత్తిని వెంకటేశ్వర్లు, కోణం రఘు, రెబల్ శ్రీనివాస్, పోలెబోయిన నర్సయ్య యాదవ్, చెరుకు రాము, తంగెళ్ళ కరుణాకర్ రెడ్డి,వెన్న మధుకర్ రెడ్డి,నరేష్ పిళ్ళే,అన్నమయ్య రాము,గద్దల శిరీష,బొజ్జ సంజయ్,చెరుకు సాయి తదితరులు పాల్గొన్నారు.

# అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జిల్లా 2వ మహాసభలు



**బొమ్మలరామారం, ఏప్రిల్ 17 (ప్రజాజ్యోతి)** యాదగిరిగుట్ట పట్టణంలోని లక్కి పంక్షన్ హాల్ లో ఈనెల 29న జరిగే అఖిల భారత యువజన సమాఖ్య జిల్లా 2వ మహాసభలను జయప్రదం చేయాలని ఏఐవైఎవ్ జిల్లా కార్యదర్శి పేరబొయిన మహేందర్ అన్నారు.గురువారం బొమ్మలరామారం మండల కేంద్రంలో మహాసభల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ దేశంలో పెరుగుతున్న మత చాదస్త వాదానికి వ్యతిరేకంగా లౌకిక శక్తుల ఐక్యత కొరకు యువత పనిచేయాలని దేశ సమగ్రత సమైక్యతను కాపాడుట కొరకు యువత ఉద్యమాలు నిర్వహించాలని అన్నారు. యువత ఎదుర్కొంటున్న సమస్యల పైన రాజీలేని పోరాటాలు నిర్వహించడానికి ఈ మహాసభలు నాంది కావాలని యువతకు సూచించారు.పని హక్కు ప్రాథమిక హక్కుగా గుర్తించాలని సమగ్ర యువజన విదానం కోసం పోరాటాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. గుట్టలో జరిగే మహాసభకు యువకులు పెద్ద ఎత్తున హాజరై విజయవంతం చేయాలని కోరారు.ఈ సమావేశంలో సిపిఐ మండల కార్యదర్శి అన్నెమైన వెంకటేష్ , కల్లెపల్లి మహేందర్ , గోపగాని రాజు,ఏఐవైఎవ్ మండల కన్వీనర్ తుమ్మల జ్యోతి,శ్రీను నాయక్ ,ప్రశాంత్ నాయక్ ,టి జయమ్మ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాజ్యోతి కథనానికి స్పందించిన సిఎం రేవంత్

**నందికొండలో హృదయ విదారక ఘటన**
**-వీధికుక్కల దాడితో రెండేళ్లుగా కోమాలోనే చిన్నారి...**
**-సహాయం కోసం ఎదురుచూస్తున్న చిన్నారి తల్లి**
**-నల్గొండ జిల్లా నందికొండ మున్సిపాలిటీ పరిధిలో నివాసం ఉంటున్న సిద్వంతి**

**నిడమనూరు, ఏప్రిల్ 17(ప్రజాజ్యోతి):**నందికొండలో హృదయ విదారక ఘటన చోటు చేసుకుంది.వీధికుక్కల దాడిలో రెండేళ్లుగా కోమాలోనే చిన్నారి ఉన్నది..సహాయం కోసం ఎదురుచూస్తున్న చిన్నారి తల్లి గోస వర్ణాతీతం "నందికొండలో హృదయ విదారక ఘటన"అనే "ప్రజాజ్యోతి "కథనానికి సిఎం రేవంత్ రెడ్డి స్పందించాడు.నల్గొండ జిల్లా నాగార్జునసాగర్, నందికొండ మున్సిపాలిటీ పరిధిలో నివాసం ఉంటున్న సిద్వంతి అనే మహిళ భర్త రెండున్నర ఏళ్ల కింద మరణించాడు.అప్పటినుండి ఇద్దరు కుమార్తెలతో పుట్టింట్లోనే ఉంటుంది .రెండేళ్ల కిందట చిన్న కుమార్తె హారిక ఇంటి ముందు ఆడుకుంటుండగా వీధి కుక్కలు దాడి చేయడంతో, నాగార్జునసాగర్ కమల నెహ్రూ ఆసుపత్రిలో చికిత్స చేయించారు.రెండో డోసు కుక్కకాటు టీకా వేసిన అనంతరం హారిక వారం రోజుల పాటు జ్వరంతో బాధ పడింది. జ్వరంతో ఉన్నప్పుడే మూడో డోసు టీకా ఇచ్చారు. జ్వరం ఎంతకీ తగ్గకపోవడంతో హారికను హైదరాబాద్ ఫీవర్ హాస్పిటల్కు రిఫర్ చేశారు. హైదరాబాద్ ఫీవర్ హాస్పిటల్లో చికిత్స పొందుతునప్పుడే హారిక కాళ్లు చేతులు స్పర్శ లేకుండా మారాయి. దీంతో నిలోఫర్ ఆసుపత్రికి తరలించగా హారిక పూర్తిగా కోమాలోకి వెళ్లింది .ఒకటిన్నర ఏళ్ల నుండి నల్గొండ, హైదరాబాద్లో పలు ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రుల్లో చికిత్స కోసం లక్షల రూపాయలు ఖర్చు చేసినా ఫలితం లేదని హారిక తల్లి ఆవేదన వ్యక్తం చేస్తుంది.నా కూతురు ఉలుకు పలుకు లేకుండా పడి ఉందని, అమ్మా అని కూడా పిలవట్లేదని, ప్రభుత్వం స్పందించి వైద్యానికి సహకరిస్తే రుణపడి ఉంటానని హారిక తల్లి సిద్వంతి వేడుకుంటుంది



**-బాలికకు నేనున్నా ..అన్న రేవంత్ రెడ్డి**

నల్గొండ జిల్లా నందికొండలో దీనస్థితిలో సాయం కోసం ఎదురుచూస్తోన్న బాలిక హారిక పరిస్థితిపై సీఎం రేవంత్ రెడ్డి ఆరా తీశారు. హారిక కుక్కల దాడిలో గాయపడి కొన్నేళ్లుగా సరైన చికిత్స అందక ఉలుకూ పలుకూ లేకుండా ఉండిపోయింది. ఆ బాలిక ఆవేదన చూసిన సీఎం రేవంత్ ఆమెకు మెరుగైన వైద్యం అందిస్తానని హామీ ఇచ్చారు. అలాగే ఆమె కుటుంబాన్ని సైతం ప్రభుత్వ పరంగా ఆదుకునేందుకు ఉన్న అవకాశాలను పరిశీలించాలని అధికారులను ఆదేశించారు.

# మనస్థాపానికి గురై వ్యక్తి మృతి

**తిరుమలగిరి (సాగర్), ఏప్రిల్ 17, (ప్రజాజ్యోతి):** తన తల్లి చనిపోయిందని మనస్థాపంతో కొన్ని రోజులుగా మనోవేదన గురై వ్యక్తి మృతి చెందిన ఘటన బుధవారం సాయంత్రం మండలంలోని కొంపల్లి గ్రామంలో చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం కొంపల్లి గ్రామానికి చెందిన చిత్రం కొండలు (35) తండ్రి చిన్న మల్లయ్య మనస్థపానికి గురై ఇంట్లో ఎవరూ లేని సమయంలో ఉరి వేసుకొని మృతి చెందారు. కొండలు వృత్తి రీత్యా భువనగిరి కలెక్టర్ లో జూనియర్ అసిస్టెంట్ గా వీధులు నిర్వహిస్తున్నాడు. మృతుడి తండ్రి చిన్న మల్లయ్య ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు పోలీసులు తెలిపారు.

